


# మగవారు మాత్రమే

ఐ.కవిత

**అనంత కాలవాహినిలో అది కేవలం మరో తరంగమే కావచ్చు. సుదీర్ఘ చరిత్రా, సమగ్రమయిన సంస్కృతీ కల సువిశాల భారతదేశంలోని పురుషులకు కూడా అది "మరో సూర్యోదయం" మాత్రమే కావొచ్చు. కాని - భారత దేశపు స్త్రీ జాతికి మాత్రం అది రోజులాటి రోజు కాదు. మామూలు రోజు కాదు.**

నమ్మశక్యంకాని... ఊహాకందని... కల్పనకు కూడా కట్టుబడని... ఆశ్చర్యకరమైన అతి అబ్బురపు దినమది. అంతేకాదు. ప్రపంచ చరిత్రలోనే భవిష్యత్కాలమంతా వెయ్యి నోళ్ళతో వెక్కరిస్తూ మిగిలిపోయే - వింత... విచిత్ర... విడ్డూర... వినూత్న... విచారకరమయిన దినం కూడా. ప్రత్యేకంగా భారత స్త్రీ జాతికోసమే ఉదయించిన ఉదయమది.

ఆవేళ కాసిన ఎండ - భారతదేశపు మహిళల కోసం.

ఆవేళ వీచిన గాలి - భారతదేశపు స్త్రీల కోసం.

ఆవేళ అవతరించిన వాతారణమే - భారతదేశపు ఆడవాళ్ళ కోసం.

"గర్భస్థ శిశువా!

"ఊఁ."

"నేడో రేపో నీకేం జరగబోతోందో తెలుసా?"

"మాతృగర్భంలో ఉన్న నాకేం తెలుస్తుంది?"

"ఇప్పుడు ఎస్.డి.టి. [సెక్స్ డిటర్మినేషన్ టెస్ట్ గర్భంలో ఉన్న శిశువు ఆడో మగో నిర్ధారించే పరీక్ష] వొచ్చింది. పుట్టబోయేది ఆడపిల్లయితే - పిండాన్నే చంపేస్తున్నారు గర్భస్రావం చేయించి. భూణ హత్య లాటిదే ఇదీను."

"ఐతే నన్నూ చంపేస్తారా? ఎందుకూ? నేనేం నేరం చేశానని?"

"అభమూ శుభమూ ఎరుగని అమాయకురాలా! ఆడ శిశువు [పిండం] కావడమే నువ్వు చేసిన నేరం."

"అందుకు నా ప్రమేయం కాని బాధ్యత కానీ ఏమున్నాయ్?"

"ప్రమేయంతోనూ, న్యాయాన్యాయాలతోనూ,. ధర్మాధర్మాలతోనూ ముందు చూపుతోనూ వ్యవహరించటం ఏనాడో మానేసింది పురుష జాతి. నువ్వు ఆలోచించుకో - హత్య చేయబడతావో, ఆత్మహత్య చేసుకుంటావో."

గజబిజ వొణికిపోయింది గర్భస్థ శిశువు.

*** *** ***

"పాపా! ఓ పాపా!"

"ఏం?" చక్రాల్లాటి కళ్ళతో చిత్రంగా చూసింది.

"నీకేం జరగబోతోందో నీకు తెలుసా?"

"ఉహూఁ. ఏం జరగబోతోందేం?"

"అందమయిన అమ్మాయివిగా. నిన్ను బడికెళ్తున్నపుడో బజారుకెళ్తున్నపుడో బూచెత్తుకుపోతాడు."

"బూచివాడా రారా బుంగ పట్టుకుని - అనేనరికి బెదిరిపోయేందుకు నేనేమీ పాపాయిని కాను." నవ్విందామె.

"అందుకనే... కొంచెం పెద్ద దానివి కనుకనే... నిన్నెత్తుకుపోతారు."

"ఎత్తుకెళ్ళి? అంటే - కిడ్నాప్ చేసి - ఏం చేస్తారేం?"

"విదేశీయులకమ్మేస్తారు. లేదా... నీ కళ్ళు పీకేసి ఎవరికో అమ్మేస్తారు."

"బాబోయ్! గుడ్లు పీకేస్తారా!" బెదిరిపోయింది పావ.

"మగవాళ్ళు నిన్ను గుడ్లు పీకేసి... పీక పిసికేసి చంపేస్తారు. ఇప్పుడు - నీ వయసువారితో కూడా వికృతవాంఛలు కల కొందరు మగవాళ్ళు వ్యభిచారం చేస్తున్నారు."

"వ్యభిచారమంటే?" ఏడేళ్ళ పావ అమాయకంగా అడిగింది.

"వ్యభిచారమంటే... బుగ్గలు కొరికేసి... వొళ్ళంత రక్తాలు చిమ్మేలా కరిచేసి ఎముకలు విరిగేలా నలిపెయ్యడం..."

"అంటే సినిమాల్లోనూ, టీవీల్లోనూ చూపే రేప్‌లాగా అన్నమాట. ఛీ ఛీ..."

అందుకే నీకలా చావడం ఇష్టం లేదు కనుకనే..." ఉపదేశించింది గాలి. అదే నయమనిపించిందా ఏడేళ్ల పాపకి.

"కన్యా!"

"ఎవరు!"

"నీ శ్రేయోభిలాషిని. అంతేకాదు నీ భవిష్యత్తు తెలిసిన దానిని..."

"ఏమిటి నా భవిష్యత్తు?" ఆశలూ కలలు నిండిన కళ్ళతో చూసిందామె.

"నాన్నగారు నీకు రాజకుమారుడిలాటి భర్తను తెస్తారనీ అతనితో అతి సుఖంగా గడుపుదామనీ బంగారు కలలు కంటున్నావ్ నువ్వు ఔనా?"

"ఊఁ" సిగ్గుపడిందామె.

"కాని నీకు మగవాడి నుంచి లభించబోయే జీవితం ఎటువంటిదో నాకు తెలును".

"నీకు భవిష్యత్తు తెలుసా?"

"ఆహా నాకు కాలజ్ఞానం ఉంది. దానితోనే చెబుతున్నాను, జాగ్రత్తగా విను. నువ్వు భర్త హృదయంలో స్థానం లభిస్తుందని పేరాశకు పోతున్నావు. అతను నిన్నానందలోకాల్లో విహరింపజేస్తాడని ఊహించుకుంటున్నావు. కాని అతనేంచేస్తాడో తెలుసా? నువ్వు నిద్ర కళ్లతో ఎదురుచూస్తుంటే - క్లబ్బులో

పేకాడి అర్ధరాత్రి వస్తాడు. తెగతాగి తూలుతూ పేలుతూ వొస్తాడు. అతన్నీ ఆ సారా కంపునీ భరించాలి నువ్వు. అవసరం తీర్చుకునే ముందు తనేవో చెబుతాడు. నువ్వు ముక్కు మూనుకుని వొళ్లప్పగిస్తావు. కోరిక తీరిపోయాక కాలితో తన్నిపారేస్తాడతను. ఇంకా దుర్మార్గుడైతే సుందరమూ సున్నితమైన నీ శరీర భాగాల మీద సిగరెట్ వాతలు పెట్టి నువ్వు విలవిలలాడుతుంటే వినోదించవొచ్చు కూడా".

"అమ్మో!"

"అప్పుడే ఏమయింది? అతనికి డబ్బు అవసరమయితే నిన్ను పుట్టింటి కెళ్లి పట్టుకురమ్మంటాడు".

"నాన్న దగ్గర ఎక్కడుంటుంది?"

"అది అతని కవసరం. నువ్వు డబ్బు తీసుకెళ్లకపోతే ఇంట్లోకి రానివ్వడు అంతే. గెటౌట్ అని తన్ని తగిలేస్తాడు. నీదంతా పరాధీనపు బతుకైపోతుంది. ఈ రోజుల్లో ఆడవాళ్ల నొసట అంతే రాసి పెట్టి ఉంటుంది. సినిమాలు నవలలు టీవీలు చూడడంలేదు?"

"ఔను" నీరసంగా అందామె.

"అలాటి బతుకుకంటే..."

"చావే మేలు...."

విజేతలా మరోవైపు వీచింది గాలి.

సకలనారీ లోకమా! ఒక్కసారి దృష్టి ఇటు సారించు.

సత్యాసత్యాలను బేరీజు వేసుకుంటూ ఆత్మావలోకనం గావించుకుని సముచిత నిర్ణయానికి వొద్దువుగాని.

వివాహానికి వ్యాపార విలువలా పాధించ్చడం నా అభిమతం కాదు. కాని - వెర్రితలలు వేసిన నేటి వరకట్నం దృష్ట్యా ఒక మాట చెప్పకుండా ఉండలేకపోతున్నాను. పెళ్లన్నేది మగవాడికి జీత భత్యాలివ్వనవసరంలేని బానిసను యిస్తున్నప్పుడు - కన్యాశుల్కమే కొంత సబబయినది తప్ప వరకట్నం మరీ అర్థరహితమయినది అన్యాయమైనది కూడా కదా జాగ్రత్తగా ఆలోచించిచూస్తే?

ఆర్థిక స్వాతంత్ర్యం లేదాడదానికి. హార్దిక స్వాతంత్ర్యమసలే లేదు. ఆమె అడుగుతీసి అడుగు వేస్తే అనుమానాలూ అపనిందలు. పిల్లల్ని కనాలన్నా మానాలన్నా మగవాడి ఇష్టమే తప్ప ఆడదాని అంతరంగానికీ, అభీష్టానికీ పట్టింపే ఉండదు. తనదంటూ... తన ఇష్టమంటూ... తన వ్యక్తిత్వమంటూ - నేటి స్త్రీకి ఏముంది? భార్యగా భర్తకి, తల్లిగా కొడుక్కి... అమ్మాయిగా తండ్రికి... ఆజన్మాంతమూ లోకువ బతుకే! అత్యాచారం చేసేది మగవాడయితే - శిక్షించబడేదేమో స్త్రీ! వ్యభిచారం కోర్టులో కూడా పురుషుడు కేవలం సాక్షి మాత్రమే కాగా దోషి శిక్షార్హురాలూ స్త్రీ! ఎటుచూసినా - మగవారి పంచాయతీలో మోసపోతున్న మహిళే.

ఇలాటి పరిస్థితుల్లో స్త్రీ ఎందుకు బతికుండాలి? ఏం బావుకుందామని? మహిళాలోకమా, ఆలోచించు".

* * *

వృద్ధురాళ్ళను మాత్రం వొదిలిందా ఆ ఆకాశవాణి? ఉహూఁ వారినీ చేరింది.

"అవ్వా! నువ్వొక కొడుక్కి అమ్మవి. ఇద్దరు మనుమలకి బామ్మవి. నీ సంగతేమిటి?"

"ఏం చెప్పేది? కడుపు చించుకుంటే కాళ్లమీదే పడుతుంది. ఇంటిల్లిపాదికి ఈ ముసలిదంటే చిరాకే, ముఖం ముడుపే. నలుగురి మధ్యకీ రాబోతే చాలు - ముసలిదానివి మూలన పడుండక మధ్యకొచ్చి మాకర్ణం పడతావేం? నువ్వెప్పుడు చస్తావో అప్పుడు ఈ ఇంటి శని వొదులుతుంది - అంటూ నామీద విసుక్కుంటుంటారు. వాళ్లందరికీ బరువూ బాదరబందీ అయిపోయాననీ నాకూ బాధగానే ఉంది. కాటికి కాళ్లు జాచికూర్చున్నా ఆ భగవంతుడు నన్ను పిలుచుకుపోడెన్నాళ్లకీ. గాజు కళ్ల వృద్ధురాలు కన్నీరు కార్చినంత పనిచేసింది.

"మరెందుకవ్వా ఇంకా ఈ బతుకు బతకడం?"

"చావలేక చల్లగా మాట్లాడే మనుమలు లేనప్పుడు బతకడం బాధే. కాని ఏం చేయగలను? ఆ భగవంతుడికీ ముసలిదానిమీదెంతకీ దయరాదు".

"మీ యజమాని... అదే తాతగారు కూడా బతికే ఉన్నారుగా. మరి - ఆయననీ ఇంట్లో... అలాగే అక్కరలేని వాడిగానే చూస్తారా?"

"ఆయన్నెందుకలా చూస్తారు? వీరు మగమహారాజు. బాగున్న కాలంలో సంపాదించి పెట్టారు..."

"నువ్వూ పుట్టెడు చాకిరీ చేశావుగా ఇంటి కోసం?"

"చేశాను. నిజమే. కాని... నిన్నటి సంగతది. ఇవాళ కనపడుతుందా? కనపడదే. పరగడుపేకదా? అందుకే.. నే నొట్టి అరిగిపోయి మూలనపడవలసిన చీపురుని.. అంతే". గొణిగిందవ్వ ఎంత బాధగా.

వృద్ధాప్యంలో కూడా ఆడా మగా తేడా చీడ వొదలదన్న మాట మనుమలని! "అవ్వా! నీకు ముక్తి మార్గం ప్రసాదించేదా? మోక్షద్వారం తెరిచేదా? సుఖపడే సూత్రం చెప్పేదా?"

"అంతకంటేనా?"ఆరాటంగానూ, ఆనందంగానూ చూసిందవ్వ.

★ ★ ★

"ఏయ్ ...అమ్మాయ్...'

"ఏం?"

"నువ్వు మనిషివేనా?"

"ఎందుకనుమాన మొచ్చిందీ? కళ్లు కనపడ్డం లేదూ?"

నీకు అభిమానముందా? ఆత్మ విశ్వాసముందా?"

నేను చదువుకున్నదాన్ని. నాకు లేకపోవడమేం అవి?"

"పెళ్లయిందా?"

"కాలేదు"

"ఏం?"

మా నాన్న గారింకా కట్నం పూర్తిగా కూడ బెట్టలేకపోయారు-"

"సిగ్గు లేదూ అలా అనేందుకు? కట్నమిచ్చి పెళ్లి చేసుకుంటావా? ఇదేనా నీ ఆత్మాభిమానం?"

"కట్నం లేకుండా పెళ్లా! ఎలా?"

ఓ"పెళ్లికసలు కట్న మెందుకూ? వివాహమనేది యువతీ యువకులిద్దరికీ శారీరక సామాజికావసరమే. మగవాడు వైవాహిక జీవితమూ లేనిదే స్త్రీకి ఎలా గడవదో; స్త్రీ, సంసారమూ లేకుండా మగవాడికీ జీవితంలో లోటే..."

"అతను సంపాదిస్తాడు కదా?"

"నువ్వు మాత్రం చాకిరీ చెయ్యవూ? ఆ శ్రమకి కూడా విలువకట్టి చూడు, రూపాయలతో సహజీవనంలోనూ సంసారంలోనూ లెక్కలు నీచమే. కాని.. పెళ్లిని మగవాడు వ్యాపారానికి దిగజార్చుతున్నప్పుడంతకంటే గత్యంతరంలేదు. స్త్రీ పురుషులిద్దరూ మనుషులే. మనిషి మనిషి మీద వ్యాపారం చేయడం...వ్యాపార వస్తువు కావడం-ఎంత అవమానం?"

ఓ"కాని ఈ వ్యవస్థని నే నెలా ఎదిరించగలను వొంటరిగా?" ఏడ్చేసిందామె.

"నువ్వు వొంటరిదానికి కావు. ఐక్యతే ఆయుధంగా.. పోరాటమూ త్యాగమూ మార్గాలుగా ఒక మహత్తర విప్లవం రాబోతోంది. నువ్వూ పాల్గొను. విప్లవించు. ఎదిరించు. బానిస బతుకుకన్నా ఏదయినాబాగే." హితోపదేశం చేసింది సూర్యరశ్మి.

భారతదేశపు స్త్రీపట్ల తరతరాలుగా యుగ యుగాలుగా జాలిపడుతూ వచ్చిన-పంచ భూతాలు పట్టుదలగా సహకరించాయి. దేశంలోని ప్రతి స్త్రీని విప్లవింపచేయడానికి సంకల్పించుకున్నాయి.

వాయువు.. నీరు.. వాతావరణం...నేల...అగ్ని...అన్నీ ఒకటయ్యాయి విప్లవాన్ని వీర విహారం చేయించేందుకు.

ఆకాశవాణి.. అ శరీర వాక్కు.. అదృశ్యశక్తి కూడా వాటికి వంతపాడాయి. చేతులు కలిపాయి. నడుము బిగించాయి.

గర్భస్థ శిశువు నుండీ కాటికి కాళ్లు చాచుకున్న ముసలమ్మ వరకూ.. మారుమూల పల్లె నుంచి మహా నగరం లోని మగువ వరకూ...

ఎవరి కర్థమయ్యే భాషలో... ఎవరి కెలా చెప్పాలో అలా చెప్పి- విప్లవోన్ముఖులని గావించసాగాయి. వీరిని-ఎండ ఎగదోసింది. గాలి వూసులాడింది. ఆకాశం సందేశాన్నందించింది. దేనికదేఅత్యంత శక్తివంతమూ ప్రతిభావంతమూ అయిన సందేశాన్నందించసాగాయి.

మరునాడు-భూమి మీదకు సూర్యుడు తొంగి చూచేలోపునే.. వాళ్ళంతా తొందరపడిపోయారు. శిశువునుంచి ముసలి వరకూ-దేశంలోని స్త్రీలు... ఆత్మహత్య చేసుకున్నారు. స్వచ్ఛంద మరణం పొందారు. వీర మరణమే చెందారు.

యుగయుగాల పురుషాధిక్యతకూ... స్త్రీల అణచివేతకూ తమ నిరసనను నిర్దయగానూ క్రూరంగానూ మగజాతికి తెలియజేస్తూ... దేశంలోని స్త్రీ జాతి మొత్తం అంత మొందిందొకేసారి. దేశంలో.. శిశువుగాకాని... అమ్మాయిగాని...అమ్మగా కాని, అమ్మమ్మగాకాని... స్త్రీయే మిగలలేదు!

ఇది-వింతలోకెల్లా వింతే. విడ్డూరమే. విప్లవమే.. నమ్మశక్యంకానిదే.. కాని-నిజం! ఒక పెద్ద దేశంలో స్త్రీయేలేక పోవడం! ప్రపంచమే విస్తుపోయిందీ విచిత్ర విషాదవార్తకి.

ఈ కథ- ఇక్కడితో అయిపోలేదు సరికదా. ఇక్కడి నుంచే ప్రారంభమయింది అసలు కథ.

దేశం మొత్తంలో స్త్రీ అనేది లేదు. ఊహించడానికి కూడా వీలులేనట్లున్న విచిత్రమయిన పరిస్థితి. ఉన్నవాళ్ళందరూ మగవాళ్లే. స్త్రీ లేదుకనుక సౌందర్యమూ లేదు. సృష్టిలేదు. మగ బతుకులకి చాలా రకాల సేవలూ లేవు. సదుపాయాలూ లేవు. సుఖాలూ లేవు. మగవాళ్లు వండుకు తినకపోవడం లేదు. కాని.. ఎక్కువ

డాక్టర్ : ఎప్పటి నుంచి ఈ కడుపులో నొప్పి?
పేషెంట్ : మొన్న మా ఆఫీసులో రామ్మూర్తి గాడికి ప్రమోషన్ వచ్చినప్పటి నుంచి...
డాక్టర్ : ...!?

-శ్రీనూ [నిజామాబాద్]

